మానేరు **జనత** ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

4.3.2026 బుధవారం Wednesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 314 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


భారత్-ఇంగ్లండ్ మ్యాచ్‌కు వర్షం ముప్పు..

## రద్దయితే టీమిండియా ఇంటికే!



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



### ప్రజలకు సంక్షేమ పథకాలు

# చేరవేయాలి

## విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన

- 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి
- ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లా వీడి రావద్దు
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లుల చెల్లింపు
- గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల భగస్వామ్యం ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు.

**జనతా న్యూస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్దిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి

మిగతా 2 లో

## పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

### ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు




- టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి
- కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా హతమైనట్లు ప్రకటన
- ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి

ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిస్సైళ్లతో విరుచుకుపడుతోంది.

04

## ఇరాన్ చర్చల ప్రతిపాదన

- తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు
- ఇప్పటికే ఆలస్యమైందని ట్రంప్ వ్యాఖ్య
- ఆయుధ నిల్వలపై అనుమానాలొద్దని వెల్లడి



### తెలంగాణలో అప్పు చేయకుండా

## పూటగడవని స్థితి

- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ



అప్పు చేయకుండా పూటగడవని స్తితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 3



## రాజ్యసభకు బీజేపీ అధ్యక్షుడు

- బీహార్ నుంచి ఎంపిక చేసిన బీజేపీ
- మొత్తం 9మంది అభ్యర్థలను ప్రకటించిన పార్టీ

.. వివరాలు 3లో



### జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో

## దారుణ ఘటన

- మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు
- ఘటనలో నలుగురు సిబ్బంది సస్పెన్షన్

.. వివరాలు 3లో

### ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల

## మేరకు పనిచేయండి



### కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు

ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. 3

### మూసీ ఒడ్డున భారీ

## అక్రమ నిర్మాణం

- నార్సింగ్‌లో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద ధర్న
- కవిత ధర్నాను అడ్డుకున్న పోలీసులు
- హైడ్రాకు అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్న

హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. 3





# జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో దారుణ ఘటన

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు.. ఘటనలో నలుగురు సిబ్బంది సస్పెన్షన్

**మహబూబ్‌నగర్,మార్చి 3 :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీనిపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టడంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది. విచారణ అనంతరం బాధ్యులైన నలుగురిని వైద్యారోగ్య శాఖ కమిషనర్ సస్పెండ్ చేసింది. జడ్చర్ల మండలం నాగసాలకు చెందిన భీమేశ్ (32) ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందాడు. రెండు రోజుల తర్వాత మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. ఈ విషయం తెలిసి బంధువులు కూడా అక్కడకు చేరుకున్నారు. ఈ క్రమంలో మార్చురీలో కుక్కల శబ్దం రావడంతో దగ్గరికి వెళ్లి చూసిన బంధువులకు ఓ కుక్క మృతదేహాన్ని పీక్కుతినడం కనిపించింది. కుటుంబీకులు ఈ ఘటనను వీడియో తీసి, సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఇంత ఘోరమైన పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతదేహాలను భద్రపరచడానికి ఫ్రీజర్లు లేకపోవడం, సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగినట్టు తెలుసింది. దవాఖాన వైద్యులు, సిబ్బంది వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

# కుటుంబ కలహాలు

## ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

**భువనగిరి,మార్చి3 :** కుటుంబ కలహాలు మరో ఇంటిని చిదిమేశాయి. ఇద్దరు పిల్లల్ని చంపి, ఓ తల్లి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్, ఐశ్వర్య దంపతుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది. సోమవారం నాడు ఐశ్వర్య కుటుంబసభ్యులు ఆమెను తీసుకొచ్చి అత్తారింట్లో వదిలేసి వెళ్లారు. కానీ అదే రోజు రాత్రి ఇద్దరు చిన్నారులను మెత్తతో ఊపిరాడకుండా చేసి ఐశ్వర్య చంపేసింది. అనంతరం ఆమె కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రాణం తీసిన స్పోర్ట్స్ బైక్ రైడ్ సరదా

## స్నేహితుడితో కలసి రైడ్ చేస్తుండగా ప్రమాదం

**హైదరాబాద్, మార్చి3 :** స్పోర్ట్స్ బైక్‌పై మోజు ఓ ఇంటర్ విద్యార్థి ప్రాణాలు తీసింది. నాగోల్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇంటర్ పరీక్షలు రాస్తున్న ఇద్దరు స్నేహితుల సరదా బైక్ రైడ్ విషాదంగా ముగిసింది. స్పోర్ట్స్ బైక్‌పై వేగంగా వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. మృతుడు విష్ణువర్ధన్, గాయపడిన విద్యార్థి ఉషాకిరణ్ (16)గా గుర్తించారు. విద్యార్థులిద్దరూ కొత్తపేటలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. సోమవారం మ్యాథ్స్ పరీక్ష రాసిన అనంతరం ఎన్జీవోస్ కాలనీ నుంచి కేటీఎం స్పోర్ట్స్ బైక్ ను అ÷-దదెకు తీసుకున్న ఉషాకిరణ్ (16).. దానిపై రైడింగ్ చేయగా, విష్ణువర్ధన్ వెనక కూర్చున్నట్లు తెలుస్తోంది. ఫొటో సెషన్ కోసం శివారులో రైడ్ చేస్తూ అతివేగంతో వెళ్తున్న సమయంలో బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. విష్ణువర్ధన్ తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఉషాకిరణ్‌కు కాలు, చేయి విరిగినట్లు తెలుస్తోంది. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫత్తుల్లాగూడ 100 ఫీట్ రోడ్డులో ఈ దుర్ఘటన జరిగింది. ఇదే సమయంలో వారి మరో స్నేహితుడు మణిదీప్ ఫోన్ చేయడంతో ప్రమాద విషయం వెలుగులోకి వచ్చింది. నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విష్ణువర్ధన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే గాయపడిన ఉషాకిరణ్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

# పశ్చిమాసియా ఘర్షణలు

## ముగ్గురు భారత నావికుల మృతి

**న్యూఢిల్లీ,మార్చి3 :** పశ్చిమాసియా ఘర్షణల్లో ఇప్పటివరకు భారతదేశానికి చెందిన ముగ్గురు నావికులు మృతి చెందినట్లు షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ వెల్లడించింది. ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వైజరీ జారీ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, హోర్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ కార్యకలాపాలకు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలోఉంచుకోవాలని.. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారం.. భారత జెండా ఉన్న నౌకలను బంధించినట్లు ఎటువంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షించిన సిబ్బందిని స్వదేశానికి రప్పించడానికి ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు పెరుగుతున్నందున పర్షియన్ గల్ఫ్ సమీపంలో చిక్కుకొన్న భారతీయ నావికులకు తక్షణ సాయం అందించడానికి.. వారిని భారత్‌కు తరలించడానికి ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యుద్ధం వల్ల ప్రభావితులైన భారత నావికులతో ఈ బృందంలోని అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతారన్నారు. నావికుల కుటుంబాలు, షిప్పింగ్ కంపెనీలు, ట్రేడ్ యూనియన్లు, విదేశాలలో ఉన్న భారతీయ మిషన్లు, సంబంధిత పోర్ట్ అధికారులతోనూ ఈ బృందం సమన్వయం చేసుకుంటుందన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయాలి

మొదటి పేజీ తరువాయి

భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన



కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశర చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది. అయిదు దశల్లో 99 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తున్న ప్రణాళిక శాఖ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో , మే 2న నియోజకవర్గ స్థాయి , మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని ఆ శాఖ వెల్లడించింది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక నిర్వహించనున్నట్లు తెలిపింది. 10 వివిధ థీమ్‌లతో శాఖల వారీగా 99 రోజుల కార్యక్రమం ఉంటుందని వివరించింది. మొదటి థీమ్‌లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ , రెండవ థీమ్‌లో ఆరోగ్యం 3లో అరైవ్.. అలైవ్, 4లో సంక్షేమం , 5లో పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట, 6లో రైతు సంక్షేమం.. వ్యవసాయంపై కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. 7లో విద్య, 8లో యువత.. క్రీడలు, 9లో మహిళలు , 10వ థీమ్‌లో పర్యావరణంపై సమావేశాలు జరుగుతాయని తెలిపారు. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు , 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలుంటాయని వివరించింది. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను తయారు చేశామని వెల్లడించింది .

# ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

## కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు

**హైదరాబాద్,మార్చి3 :** ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను,



అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయి-ంలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలి

## పాలకల్తీకి ప్రభుత్వానిదే బాధ్యత

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**భద్రాచలం,మార్చి3 :** భద్రాచలం చుట్టూ ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణాకు ఇవ్వాలని సీపీఐ తరపున కోరుతున్నామని సిపి జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. విభజన సందర్భంగా ఎపిలు కలిపిన ఆ ఐదు గ్రామాలు తెలంగాణలో తిరిగి విలీనం చేయాలన్నరు. లేకుంటే తీవ్ర సమస్యలు వస్తాన్నారు.

ధార్మిక సంస్థల్లో కఠినమైన పాలసీలు తీసుకురావటం ద్వారానే లడ్డూ కల్తీ లాంటి సమస్యలు ఆగుతాయని స్పష్టం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నిజాయితీగా ఉంటే ఎవరూ ఏమీ చేయలేరని, శ్రీలక్ష్మి చేసిన చిన్న తప్పిదం వలన ఆమె కెరీర్ దెబ్బతిందన్నారు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రలోభాలకు లొంగడంతోనే వ్యవస్తలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ లో జరిగిన దుర్ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని నారాయణ పేర్కొన్నారు. కల్తీ పాలు తాగటం వలన ప్రజలు చనిపోతున్నారని, డెయిరీలపై ప్రభుత్వ నియంత్రణ ఏమైందని ప్రశ్నించారు. నక్సలైట్లను చంపవచ్చు కానీ నక్సలిజాన్ని అంతం చేయలేరన్నారు. పేదరిక నిర్మూలన జరిగితే నక్సలిజం అవసరమే రాదన్నారు. అరవింద్ కేజీవ్రాల్‌ను అణగదొక్కాలని అవినీతి మరక అంటించారని ఆరోపించారు. ప్రధాని మోడీ, అమిత్ షా కనుసన్నల్లోనే సీబీఐ పనిచేస్తుందన్నారు. గత



ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు ఆరు వేల కోట్లు ఉన్నాయని.. రెండు వేల కోట్లు విడుదల చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ కేసును సీఎం చంద్రబాబు మధ్యవర్తిత్వానికి అప్పగించాలని నారాయణ కోరారు. అమెరికాకు ఎవరు ఎదురు తిరిగినా వారిపై ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడులకు దిగడం దారుణమని సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల యుద్ధం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇరాన్ తన స్వయం ప్రతిపత్తిని కాపాడుకునే ప్రయత్నంగా యుద్ధం చేస్తుందన్నారు. దురాక్రమణ చేసేందుకే పలు కారణాలు చూపి యుద్ధం ప్రారంభించిందని అమెరికాపై మండిపడ్డారు. ప్రధాని మోడీ చొరవ తీసుకుని ప్రపంచ దేశాల సమన్వయంతో ట్రంప్‌తో మాట్లాడి యుద్ధం ఆపేలా ప్రయత్నం చేయాలని కోరారు.

# వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

## ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,మార్చి3 :** మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

# తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

## ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం

## ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ




**హైదరాబాద్,మార్చి 3 :** అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల

కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(÷ూం÷ూఅఎ) పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్- నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి - మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ - ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు. రాష్ట్ర తలసరి అప్పు పెరుగుతోందన్నారు. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోందని విమర్శించారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర బ్జడెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# మూసీ ఒడ్డున భారీ అక్రమ నిర్మాణం

## నార్సింగ్‌లో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద ధర్న

## కవిత ధర్నాను అడ్డుకున్న పోలీసులు

## హైడ్రాకు అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్న



**హైదరాబాద్,మార్చి 3 :** హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అంతకుముందు మూసి నది పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు. మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నార్సింగి పరిధిలోని మూసీ నదిని ఆక్రమించి శ్రీ ఆదిత్య లగ్జరీ అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్నారని కవిత ఆరోపించారు. నది పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ వెంచర్ సాగుతోందని ఆమె మండిపడ్డారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రాజెక్టుపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో సామాన్యుల ఇళ్లను తొలగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ భారీ వెంచర్‌ను ఎందుకు చూడటంలేదని ఆమె నిలదీశారు. పేదల గూడు చెడగొట్టే హైడ్రా అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, కేవలం పేదలపైనే ప్రతాపం చూపడం సరికాదని కవిత హితవు పలికారు. రియల్ ఎస్టేట్ మాఫియా అండతోనే ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. సామాన్యుల పక్షాన నిలబడి తమ పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కవిత స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేడు జైలు నుంచి బాల్కసుమన్ విడుదల

## ర్యాలీ కోసం బిఆర్ఎస్ నేతల సన్నాహాలు



**మంచిర్యాల,మార్చి 3 :** క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా కేసులతో జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ , బీఆర్ఎస్ నాయకులు బుధవారం విడుదల కానున్నారు. బెయిల్ పిటీషన్ పై సోమవారం వాదనలు విన్న జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. అయితే చెన్నూర్ కోర్టులో ఉన్న మరో కేసులో పీటీ వారెంట్ ఫిటిషన్‌పై విచారణను ఆ కోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. బాల్కసుమన్‌కు ఈ కేసులోనూ బెయిల్ రావాల్సి ఉండటంతో ఐదో తేదీ తర్వాతే ఆయన జైలు నుంచి బయటికి వస్తారని అంతా భావించారు. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నూర్ కోర్టులో పీటీ వారెంట్ ఫిటిషన్ పై విచారణ జరపాలని బాల్కసుమన్ అడ్వొకేట్లు మరో ఫిటిషన్ వేయడంతో కోర్టు విచారణను స్వీకరించింది. బాల్కసుమన్ తరుపు న్యాయవాదులు వాదనల అనంతరం పెట్టిన కేసు బెయి-ѕలెబుల్ అఫెన్స్ కావడంతో బెయిల్ మంజూరు చేసింది. దీంతో బాల్కసుమన్ సహా ఆయనతో పాటు అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు జైలు నుంచి విడుదల కానున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని

ఫార్మాలిటీస్ పూర్తి చేశామని, రేపు ఉదయం 7 గంటలకు బాల్కసుమన్ జైలు నుంచి బయటికి వస్తారని ఆయన తరుపు న్యాయవాదులు తెలిపారు. బాల్కసుమన్ బయటికి రానున్న నేపథ్యంలో చెన్నూర్ లో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. జైలు నుంచి బయటికి వచ్చిన బాల్కసుమన్ సహా ఇతర బీఆర్ఎస్ నాయకులను వందలాది వాహనాల్లో ర్యాలీగా క్యాతన్‌పల్లికి తీసుకురానున్నారు. వచ్చే మార్గంలో మంచిర్యాల జిల్లా పరిధిలోని ప్రధాన రహదారి మార్గాల్లోని పలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సుమన్ పూలమాల వేస్తారని అక్కడి నుంచి నేరుగా క్యాతన్‌పల్లిలోని తన నివాసానికి చేరుకుంటారని బీ ఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# రాజ్యసభకు బీజేపీ అధ్యక్షుడు

## బీహార్ నుంచి ఎంపిక చేసిన బీజేపీ

## మొత్తం 9మంది అభ్యర్థలను ప్రకటించిన పార్టీ



**న్యూఢిల్లీ, మార్చి 3 :** ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం నాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్,-అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్,-ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ,-హర్యానా నుంచి సంజయ్ భాటియా,ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్,-పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హాలను ఎంపిక చేసింది. సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు. తారేష్ గోవాలా అసోంలోని డిబ్రూగఢ్ జిల్లా దులియాజన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. శివేష్ కుమార్ ఇంతకుముందు బిహార్‌లోని అజియోన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. రాహుల్ సిన్హా బీజేపీ పశ్చిమబెంగాల్ విభాగం మాజీ అధ్యక్షుడుగా ఉన్నారు. లక్ష్మీ వర్మ ఛత్తీస్‌గఢ్ బీజేపీలో సీనియర్ మహిళా నేతగా ఉన్నారు. పార్టీ రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్ (బీజేడీ) సభ్యుడిగా ఉండేవారు. అయితే 2024లో ఆ పార్టీకి, రాజ్యసభ సీటుకు ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఉప ఎన్నికల్లో అదే స్థానానికి ఆయన పోటీ చేసి తిరిగి ఎన్నికయ్యారు.

# జడ్చర్ల ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యమే

## మాజీమంత్రి లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్,మార్చి3 :** జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దారుణమని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా మార్చురీ గదిలో మృతదేహాన్న కుక్క పీక్కుతినడం వైద్య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.ఆసుపత్రిలో అడుగడుగునా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ,వంద పడకల ఆసుపత్రిని,నూతనంగా నిర్మించిన మార్చురీ బిల్డింగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చురీ గదిలో ఫ్రీజర్లు లేవని, మృతదేహాలను స్ట్రెచర్ పై కాకుండా నేలపై పెట్టడం దురదృష్టకరమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను పట్టించు కోవడం లేదని వెల్లడించారు. కనీస సౌకర్యాలు కల్పించక హాస్పిటళ్లు దీనావస్థకు చేరుకుంటున్నాయని వివరించారు. వసతులు లేవు. మందులు లేవని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పిటళ్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, కొత్త హాస్పిటల్స్ నిర్మించాం.పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించామని వెల్లడించారు. పాత రోజులు తెస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ నిజం చేసిందన్నారు. కొత్త హాస్పిటల్‌లో 2024 జూన్ లోనే మార్చురీ బిల్డింగ్ పూర్తి అయినా వాడుకోలేదని పేర్కొన్నారు. మార్చురీని ఎందుకు మార్చలేదని, పాత దాంట్లో ఫ్రీజర్,స్ట్రెచర్ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాలన గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని, జడ్చర్లలో స్థలాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం సొంత జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇన్‌ఛార్జ్ గా ఉన్న జిల్లాలో ఇంతటి దుస్థితి నెలకొనడం సిగ్గుచేటని ఆరోపించారు. ప్రజలు సమస్యను వివరిస్తే వారిపైనే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు.

# రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

## ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పిసిసి చీఫ్

**హైదరాబాద్,మార్చి 3 :** రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# అమెజాన్ డేటా సంటర్లపై డ్రోన్ దాడి

## ధృవీకరించిన అమెజాన్ వెబ్ సర్వీసెస్

**టెహ్రాన్,మార్చి3 :** అమెరికా- ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతీకారంగా పశ్చిమాసియాపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ క్రమంలో అక్కడి అమెజాన్ డేటా సెంటర్‌లపై డ్రోన్ దాడులు జరిగినట్లు వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ దాడులు నిజమేనని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ధ్రువీకరించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని తమ రెండు డేటా సెంటర్లను డ్రోన్‌లు నేరుగా ఢీకొట్టాయని అమెజాన్ పేర్కొంది. దీంతో పశ్చిమాసియాలోని కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ సర్వీసుల్లో అంతరాయం కలిగినట్లు తెలిపింది. బహ్రెయిన్‌లోని డేటా సెంటర్ సమీపంలో జరిగిన దాడి వల్ల మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. ఈ దాడుల్లో ఉద్యోగులు ఎవరైనా గాయపడ్డారా? లేదా? అనే విషయం గురించి సంస్థ స్పష్టం చేయలేదు. సర్వీసుల పునరుద్ధరణకు తమ సిబ్బంది స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పింది. సర్వీసుల్లో అంతరాయం కారణంగా ప్రభావితమైన వినియోగదారులు కీలకమైన డేటాను బ్యాకప్ చేసుకొని.. ఇతర ప్రాంతాల్లోని అమెజాన్ సర్వీసులకు మారాలని సూచించింది.

# పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

## వివిధ దేశాధినేతలతో ప్రధాని మోడీ సంప్రదింపులు



**న్యూఢిల్లీ,మార్చి 3 :** ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు భారత్‌కు చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ పరిణామాల నడుమ ఒమన్, కువైట్, ఖతార్ పాలకులతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఆయా దేశాలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్ హైథమ్ బిన్ తారిఖ్, కువైట్ యువరాజు సభా అల్-ఖాలీద్ అల్-సభా, ఖతార్ ఎమిర్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీలతో ప్రధాని మోదీ (ఔజీసఙనిటసజీ ఓనీటతి) ఫోన్‌లో వేర్వేరుగా మాట్లాడారు. ఈ దేశాలపై దాడులను ఖండించారు. అక్కడి భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. వారి భద్రత గురించి చర్చించారు. దౌత్యమార్గాలు, చర్చల ద్వారా ప్రాంతీయ శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని నేతలంతా ఏకాభిప్రాయానికి వచ్చారు‘ అని అధికార వర్గాలు తెలిపాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట పశ్చిమాసియాలోని దేశాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులు ప్రయోగిస్తున్న విషయం తెలిసిందే. ప్రధాని మోదీ ఇప్పటికే బహ్రెయిన్, సౌదీ అరేబియా, జోర్డాన్, యూఏఈ తదితర దేశాల అధినేతలతో మాట్లాడారు. పశ్చిమాసియాలో దాదాపు 90 లక్షలమంది భారతీయులు నివసిస్తున్నారు. ఇజ్రాయెల్‌లో 40 వేలమంది, ఇరాన్‌లో 10 వేలమంది ఉన్నారు.

# ఖమేనీ హత్యపై మౌనమెందుకు?

## మోడీ తీరుపై మండిపడ్డ సోనియాగాంధీ



**న్యూఢిల్లీ,మార్చి 3 :** ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యము, విశ్వసనీయతపై సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బ్జడెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నంపై ప్రభుత్వ 'ఇబ్బందికరమైన నిశ్శబ్దం' గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ మీడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసపినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు. అయితే, ఈ ఘటన షాక్‌కు మించి, భారత ప్రభుత్వ మౌనం కూడా అంతే దిగ్భ్రాం÷-రతికి గురిచేసిందని అన్నారు. భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించడం మానుకుందని ఆమె పేర్కొన్నారు.

# కనువిందు చేసిన చంద్రగ్రహణం

## ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వీక్షణం



**న్యూఢిల్లీ,మార్చి 3 :** ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చందగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో ప్రకాశవంతంగా మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియాల్లో సంపూర్ణచందగ్రహణం స్పష్టంగా కనిపించింది. ఆయా దేశాల్లో రక్తవర్ణంలో కనువిందు చేసిన చంద్రుడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చందగ్రహణం మధ్యాహ్నం 3.20 గంటలు ప్రారంభమయ్యింది. సాయంత్రం 4.34 గంటలకు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడింది. 5.33 గంటలకు సంపూర్ణ చందగ్రహణం వీడింది. అయితే, 6.47 గంటలకు గ్రహణం వీడుతుందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కనిపించిన ఈ సంపూర్ణ చందగ్రహణం మన దేశంలో మాత్రం కొన్ని చోట్ల మాత్రమే కనిపించింది.

# విరుచుకు పడుతున్న ఇరాన్

## బహ్రెయిన్‌లో యూఎస్ ఎయిర్‌బేస్ ధ్వంసం

**టెహ్రాన్, మార్చి 3 :** పశ్చిమాసియాలో తాజా ఘర్షణలు నాలుగో రోజుకు చేరాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలోని అమెరికా ఎయిర్‌బెస్‌ను ధ్వంసం చేశామని మంగళవారం ఇరాన్ ప్రకటించుకుంది. డ్రోన్లు, క్షిపణులతో కమాండ్ సెంటర్, కేంద్ర కార్యాలయాన్ని దెబ్బతీశామని వెల్లడించింది. 20 డ్రోన్లు, మూడు క్షిపణులతో టా÷-గ్గ÷ట్లను ఢీకొట్టాం. దాంతో ఆ ప్రాంతంలో ఇంధనాన్ని నిల్వ చేసే ట్యాంకులకు మంటలు అంటుకొని ఆ ప్రాంతమంతా పొగ అలముకుందని ఇరాన్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌లోని రమాత్ డేవిడ్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిగినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. రాడార్ కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. అందుకోసం డ్రోన్ల గుంపును పంపినట్లు పేర్కొంది. ఇదిలాఉంటే.. బీరుట్ దక్షిణ ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. ఎరుపు రంగు మార్కింగ్‌లో ఉన్న భవనాలు, ఆ పక్కనే ఉన్న ఇళ్లను తక్షణమే ఖాళీ చేయాలి. కనీసం 300 మీటర్లు దూరంగా వెళ్లండి. ఆ భవనాలన్నీ హెజ్‌బొల్లా స్థావరాలకు దగ్గర్లో ఉన్నాయని ఇజ్రాయెల్ పేర్కొంది.

# పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

### ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు

### టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి

### కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా హతమైనట్లు ప్రకటన

### ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి



**టెహ్రాన్,మార్చి 3 :** ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే సత్తా కూడా తమకుందని చెప్పారు.

తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్-రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ధ్రువీకరించింది. దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్ట్రక్చరల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది. అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది. ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్

గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేటరీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టినప్పటి నుంచి ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబానికి చెందిన మరో నలుగురు, పలువురు సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు. ఇజ్రాయెల్ దాడిని దురాక్రణ చర్యగా అభివర్ణించిన ఇరాన్.. వెనక్కి తగ్గేదిలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

# ఇరాన్‌పై అమెరికా దాడులు

## తొలిసారిగా స్పందించిన చైనా

## వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని డిమాండ్

**బీజింగ్,మార్చి 3 :** ఇరాన్‌పై అమెరికా దాడులను చైనా ఖండించింది. తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని సూచించింది. లేని పక్షంలో ఈ ఘర్షణలు ఇతర దేశాలకు విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తున్న నేపథ్యంలో చైనా విదేశాంగ శాఖ ఈ ప్రకటనను విడుదల చేసింది. అన్ని సైనిక చర్యలకూ ముగింపు చెప్పడం తక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి సూచించారు. అమెరికా నేతృత్వంలో జరుగుతున్న దాడులు అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని కూడా చైనా కామెంట్ చేసింది. ఈ దాడులకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అనుమతి లేదని పేర్కొంది. ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా మండలి అత్యవసర ప్రాతిపదికన సమావేశం కావాలని చైనా సూచించింది. గల్ఫ్ దేశాల సార్వభౌమత్వం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని స్పష్టం చేసింది. రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ ఈ విషయమైన ఫోన్‌లో మాట్లాడారు. శాంతి నెలకొల్పే దిశగా ప్రయత్నాలు జరగాలని చెప్పారు. త్వరలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు నిరంతరం టచ్‌లో ఉన్నాయని కూడా విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. ఇక ఇరాన్‌లో చిక్కుకున్న చైనీయులను స్వదేశానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కూడా చైనా ప్రభుత్వం తెలిపింది. ఇప్పటికే 3 వేల మంది చైనీయులను స్వదేశానికి తీసుకొచ్చామని పేర్కొంది.

# ఇజ్రాయిల్‌తో ప్రపంచానికి చేటు

## మండిపడ్డ పాక్ రక్షణ మంత్రి

**ఇస్లామాబాద్,మార్చి 3 :** మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలపై పాకిస్థాన్ తొలిసారిగా స్పందించింది. చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉన్నా బలవంతంగా యుద్ధాన్ని రుద్దారని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ ప్రాబల్యాన్ని పాక్ సరిహద్దుల వరకూ విస్తరించే లక్ష్యంతో రూపొందించిన విస్తృత జియోనిస్టు ఎజెండాలో ఇది భాగమని అన్నారు. ఈ కుట్రను పాక్ అర్థం చేసుకోవాలని అన్నారు. జియోనిజమ్‌తో మానవాళికి ముప్పు పొంచి ఉందని మంత్రి ఖవాజా ఆసిఫ్ అన్నారు. పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయెల్ దేశాన్ని ఏర్పాటు చేసిన నాటి నుంచీ నేటి వరకూ ఇస్లామిక్ ప్రపంచం ఎదుర్కొన్న ప్రతి యుద్ధం వెనుక జియోనిస్ట్ భావజాలం పాత్ర ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉందని అన్నారు. దాదాపు 100 ఏళ్లుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను జియోనిస్టు భావజాలమే నియంత్రిస్తోందని చెప్పారు. ప్రపంచంలోని శక్తిమంతమైన దేశాలు ఈ సిద్ధాంతానికి బందీలుగా మారాయని వ్యాఖ్యానించారు.

అఏ÷-గానిస్థాన్, ఇరాన్, భారత్‌లు కేంద్రంగా ఉన్న ఎజెండాకు పాక్ టా÷-గ్గ÷ట్ అవుతుందని కూడా మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు.

# ఇరాన్ చర్చల ప్రతిపాదన

## తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు

## ఇప్పటికే ఆలస్యమైందని ట్రంప్ వ్యాఖ్య

## ఆయుధ నిల్వలపై అనుమానాలొద్దని వెల్లడి

**న్యూయార్క్,మార్చి 3 :** ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. చర్చలకు సిద్ధమని ఇరాన్ నేతలు చెప్పారని.. అయితే, ఇప్పటికే ఆలస్యమైందని చెప్పినట్టు పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వంతోపాటు ఆ దేశ గగనతల రక్షణ, వాయుసేన, నౌకాదళ వ్యవస్థలన్నీ తుడిచిపెట్టుకుపోయినట్టు తెలిపారు. ఈ మేరకు సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో వచ్చిన ఓ కథనాన్ని ట్రంప్ ఖండించారు. ఆ పత్రిక అభిప్రాయంతో ఏకీభవించడం లేదన్నారు. అమెరికా ఆయుధ నిల్వలు తక్కువగా ఉన్నాయని, ఎక్కువ కాలం యుద్ధం కొనసాగితే అవి నిండుకునే ప్రమాదం ఉందన్న వార్తలను అధ్యక్షుడు తోసిపుచ్చారు. మధ్యస్థ, ఉన్నతస్థాయి ఆయుధాలు అపరిమిత సంఖ్యలో ఉన్నాయని, అవి చాలా శక్తిమంతమైనవన్నారు. ఇరాన్‌తో ఘర్షణల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమవద్ద లెక్కలేనన్ని ఆయుధాలు ఉన్నాయని పోస్టు పెట్టారు. విజయవంతంగా ఎప్పటికీ యుద్ధం చేస్తూనే ఉండగలమని రాసుకొచ్చారు. అమెరికా కోసం ఉన్నతశ్రేణి ఆయుధాలను ఇతర దేశాల్లో కూడా నిల్వ చేసినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన ఆయుధాల నిల్వలను సరిగా నిర్వహించలేదని, ఉక్రెయిన్‌కు భారీఎత్తున అధునాతన ఆయుధాలను పంపారని విమర్శించారు. 'అదృష్టవశాత్తూ నా తొలివిడత పాలనలోనే మిలిటరీని మెరుగుపర్చాను. అమెరికా వద్ద నిల్వలు భారీ విజయాలు సాధించేంతగా ఉన్నాయి‘ అని తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలాఉంటే.. ఇరాన్‌పై దాడుల గురించి కాంగ్రెస్ (అమెరికా చట్టసభలు)కు ట్రంప్ అధికారికంగా వెల్లడించారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. దేశ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు అధ్యక్షుడు సమర్థించుకున్నారు. అలాగే రానున్న 24 గంటల్లో ఇరాన్‌పై భీకర దాడులు చేయనున్నట్లు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తాము ఇప్పటివరకు పెద్ద దాడులే చేయలేదని వ్యాఖ్యలు చేయడం ఆందోళన రేకెత్తిస్తోంది.

# ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా

## ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించినట్లు ప్రచారం

## కమేనీ కదలికలను గుర్తించి..పక్కాగా బాంబింగ్

**వాషింగ్టన్,మార్చి3 :** ఆధునిక యుద్ధవిద్యలో ఇప్పుడు పక్కాగా సమాచార సేవకరణ, దానిని అమలు పర్చడంలో అమెరికా-ఇజ్రాయెల్ విజయం సాధించాయని విదేవీ వార్తా సంస్థలు చెబుతున్నాయి. ముఖ్యంగా పక్కా ప్లాన్‌తో దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ అంతమొందించడం సంచలనం సృష్టించింది. ఖమేనీ ఎక్కడ ఉంటారు..? ఎవరిని కలుస్తున్నారు..? ఇతరులతో ఎలా కమ్యూనికేట్ అవుతారు..? తన ప్రాణానికి ఏదైనా హాని ఉంటే ఎక్కడికి వెళ్తారన్న ప్రతి విషయాన్ని యూఎస్, ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సునిశితంగా అధ్యయనం చేశాయని వెల్లడించాయి. ఆయనతో సమావేశమయ్యే రాజకీయ, మిలిటరీ ఉన్నతాధికారుల్ని కూడా ట్రాక్ చేసినట్లు తెలుస్తోంది. మాకు జెరూసలెం గురించి ఎంత తెలుసో.. టెహ్రాన్ గురించి కూడా అంతే బాగా తెలుసు అని ఆ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఎప్పటికప్పుడు సేకరించిన సమాచారాన్ని ఒక క్రమంలోకి తీసుకువచ్చేందుకు ఇజ్రాయెల్ ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించిందని అంటున్నారు. కొన్నేళ్లక్రితమే సుప్రీంలీడర్‌ను తమ టా÷-గ్గ÷ట్‌లో పెట్టుకొన్న ఇజ్రాయెల్.. ఆయన కదలికలను పసిగట్టేందుకు ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధాని నగరం టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఏళ్లపాటు హ్యాకింగ్‌కు గురయ్యాయని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసిన అధికారులు వెల్లడించారు. ఆ ఫుటేజీని ఎప్పటికప్పుడు ఎన్‌క్రిప్ట్ చేసి, స్వదేశానికి తెప్పించుకున్నట్లు పేర్కొన్నారు. టెహ్రాన్‌లోని పెస్టర్ స్ట్రీట్ సమీపంలోని సుప్రీంలీడర్‌కు చెందిన కాంపౌండ్‌లో రోజూవారీ కార్యకలాపాలను, ఖమేనీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది వాహనాలను పార్క్ చేసిన ప్రదేశాలను ఒక కెమెరాతో నెతన్యాహు ప్రభుత్వం నిత్యం గుర్తించేదని ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక, ఈ ఫిబ్రవరి 28న కూడా అత్యంత కచ్చితత్వంతో ఖమేనీని టార్గెట్ చేయడానికి ఈ డేటానే ఉపయోగపడింది. ఇరాన్‌లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ సెలవుదినం. ఖమేనీ ప్రతీ వారం ప్రారంభం రోజున శనివారం తన అధికారిక నివాసంలో కీలక ప్రభుత్వ పెద్దలు, సైనిక ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు. టెహ్రాన్ నగర నడిబొడ్డులోని ఒక ప్రభుత్వ ప్రాంగణంలో ఇరాన్ అత్యున్నత స్థాయి అధికారుల సమావేశం ఉంటుందని ఇజ్రాయెల్ తెలుసుకొని దాడి చేసింది. ఈ వ్యవహారంలో అమెరికా నిఘా సంస్థ సీఐఏ ఇచ్చిన సమాచారం కూడా కీలకమైంది. ఇదిలాఉంటే.. శనివారం ఇజ్రాయెల్-యూఎస్ఏ చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో ఇరాన్‌పై సైబర్ దాడులు కూడా జరిగాయని జెరూసలెం పోస్ట్ వెల్లడించింది. అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలతో పాటు సెక్యూరిటీ కమ్యూనికేషన్ సిస్టమ్స్, అధికారిక మీడియా సంస్థల సైట్లు హ్యాక్ అయ్యాయి. దాంతో ఇంటర్నెట్ కనెక్టివిటీ పడిపోయిందని ఆ మీడియా కథనం పేర్కొంది. ఇరాన్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే ఈ సైబర్ అటాక్ చేసినట్లు తెలుస్తోంది.

# థైరాయిడ్ చిక్కులకు..
# రోబోటిక్ పరిష్కారం



ఒకప్పుడు ఓపెన్ సర్జరీ కోసం రోగి శరీరంపై పెద్ద పరిమాణంలో కోత పెట్టాల్సి వచ్చేది. అందువల్ల రక్తస్రావం అధికంగా జరిగేది. శరీరంపై పెద్ద గాయం చేయాల్సి వచ్చేది. అంతర అవయవాల్లోనూ గాయం అయ్యేది. ఈ విధానంలో నొప్పి కూడా ఎక్కువే. గాటు పెట్టిన చోట కుట్లు వేసి మూసివేయాల్సి ఉంటుంది. ఆ కుట్లు ఆరడానికి కొంత కాలం పట్టేది. రోగి కోలుకునేదాక దవాఖానలో ఉండాల్సి వచ్చేది. సర్జరీ కోసం చేసిన గాయం కొందరిలో ఇన్‌ఫెక్షన్‌కు దారితీసేది. ఇది కూడా ప్రమాదకరమైనదే. రోగం నయమైనా గాయం మానడానికి కొంతకాలం పట్టేది. సుదీర్ఘమైన విధానం కావడం వల్ల రోగి కోలుకోవడానికి చాలాకాలం పడుతుంది. వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందడం వల్ల శస్త్రచికిత్సా పద్ధతుల్లోనూ పెను మార్పులు వచ్చాయి. ఓపెన్ సర్జరీకి ప్రత్యామ్నాయంగా ల్యాపరోస్కోపిక్ సర్జరీ వచ్చింది. ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో శరీరంపై పెద్ద పరిమాణంలో కోత పెట్టాల్సిన అవసరం తప్పింది. చిన్న రంధ్రాలు చేసి, వాటి ద్వారా శరీరంలోపల రోగం బారినపడిన అవయవానికి సర్జరీ చేస్తారు. ఈ ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో ఓపెన్ సర్జరీలో చేసినట్టుగా చేతివేళ్లతో సులభంగా సర్జరీ చేయలేరు. ల్యాపరోస్కోపి పరికరాలకు చేతివేళ్లకు ఉన్న సౌలభ్యం ఉండదు. కాబట్టి అన్ని రకాల శస్త్రచికిత్సలను ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో చేయడం సాధ్యం కావట్లేదు. ఇరుకుగా, సున్నితమైన అవయవాలు, శరీర భాగాల్లో (గొంతు, ఛాతీలోపల, ఊపిరితిత్తులు, గుండె పక్కన) సమస్య ఉంటే ల్యాపరోస్కోపిక్ సర్జరీ చేయడం కష్టం. కాబట్టి ఆ అవయవాలకు సులభంగా చికిత్స చేయడానికి రోబోటిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చింది.

### రోబోటిక్ సర్జరీ అంటే ఏమిటి ?

రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకి వచ్చి దశాబ్దానికిపైగానే అయింది. మొదట్లో ఖరీదు ఎక్కువగా ఉండేది. మల్టిపుల్ రోబోలు అందుబాటులోకి వచ్చాక రోబోటిక్ సర్జరీల ఖర్చు తగ్గి, మెరుగైన ఫలితాలు పొందే అవకాశం వచ్చింది. రోబోటిక్ టెక్నాలజీ సహాయంతో శస్త్రచికిత్స నిర్వహించడం ఈ విధానం ప్రత్యేకత. ఇందులో సాధారణంగా మనదేశంలో తయారైన మంత్ర-3.0 వంటి ఆధునిక యంత్రాలను ఉపయోగిస్తారు. శస్త్రచికిత్స చేసే వైద్యనిపుణులు ఒక కన్సోల్ వద్ద కూర్చొని, యంత్రానికి అనుసంధానించిన సూక్ష్మ పరికరాల ద్వారా అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ చేస్తారు. ఇరుకైన, సున్నితమైన భాగాలైన గొంతు, ఛాతీ, ఊపిరితిత్తులలో, గుండె పక్కన సర్జరీ చేయాల్సివస్తే వైద్యులు రోబోటిక్ సర్జరీనే ఎంచుకుంటున్నారు.

### థైరాయిడ్ ట్యూమర్స్‌ని తొలగించడానికి రోబోటిక్ సర్జరీ ఎలా ఉపయోగపడుతుంది?

థైరాయిడ్ ఒక ముఖ్యమైన గ్రంథి. ఇది మెడ భాగంలో ఉంటుంది. ఈ గ్రంథిలో గడ్డలు (నోడ్యుల్స్), క్యాన్సర్, లేదా హార్మోన్ అసమతుల్యత ఉన్నప్పుడు సర్జరీ అవసరం ఏర్పడుతుంది. ఈ సమస్యలు మహిళల్లో ఎక్కువగా వస్తాయి. వీటికి సాధారణ పద్ధతిలో ఓపెన్ సర్జరీ చేస్తే గొంతుపైన పెద్ద గాటు పెట్టాల్సి వస్తుంది. సర్జరీ తర్వాత అక్కడ ఒక మచ్చ ఏర్పడుతుంది. తర్వాత కాలంలో ఆ మచ్చ ఇబ్బందికరంగా కనిపిస్తుంది. గొంతు భాగంలో స్వరపేటికకు సంబంధించిన అతి సున్నితమైన నరాలు ఉంటాయి. ఓపెన్ సర్జరీ చేసేటప్పుడు వాటిని స్పష్టంగా చూడలేం. కాబట్టి ఒక్కోసారి ఆ నరాలు దెబ్బతింటే మాటపడిపోవచ్చు. స్వరం మారిపోయే ప్రమాదమూ ఉంది. ఈ సమస్యలు తప్పించేందుకు రోబోటిక్ సర్జరీ ఉపయోగపడుతుంది.

### రోబోటిక్ సర్జరీలో థైరాయిడ్ గడ్డలను ఎలా తొలగిస్తారు?

రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీలో రోబోటిక్ పోర్ట్స్ టైటానియం (సన్నటి పైప్)ను నోరు లేదా చంకలో నుంచి లోపలికి పంపిస్తారు. ఈ పైపులు రోబోటిక్ పరికరాలు థైరాయిడ్ గడ్డలు ఉన్న ప్రదేశానికి నేరుగా దారులేస్తాయి. ఈ విధంగా చేయడాన్ని వైద్య పరిభాషలో ర్యాబిట్ పద్ధతి అంటారు. రోబోటిక్ పోర్ట్స్‌లోకి అతిచిన్న కెమెరా, రోబోటిక్ పరికరాలను ప్రవేశపెడతారు. కెమెరా సహాయంతో అంతర అవయవాలను కంప్యూటర్ మానిటర్‌లో చూస్తూ రోబోటిక్ పరికరాలతో థైరాయిడ్ గడ్డలను తొలగిస్తారు. ఈ చికిత్సా పద్ధతిని 'స్కార్ ఫ్రీ థైరాయిడ్ ఎక్టమీ' అంటారు. ఈ స్కార్ ఫ్రీ థైరాయిడ్ ఎక్టమీ పద్ధతిన థైరాయిడ్ గడ్డలు (నోడ్యుల్స్), గయటర్‌ను తొలగించవచ్చు. రోబోటిక్ సర్జరీలో 8 సెం.మీ. నుంచి 10 సెం.మీ. లోపు ఉండే గడ్డలు తొలగించడానికి మాత్రమే సాధ్యమవుతుంది. గడ్డల పరిమాణం 10 సెం.మీ. దాటితే ఓపెన్ సర్జరీతోనే తొలగించాల్సి ఉంటుంది. థైరాయిడ్ గడ్డలే కాకుండా మెడలో, గొంతులో ఏర్పడిన ఇతర గడ్డలను సైతం ఈ పద్ధతిలో తొలగించవచ్చు. థైరాయిడ్ క్యాన్సర్ గడ్డలను రోబోటిక్ సర్జరీ ద్వారా తొలగించే అంశం ఇంకా పరిశోధన దశలోనే ఉంది.



# మూత్రం ఆపుకొంటే ప్రమాదమే!

తర్వాత వెళ్లొచ్చులే అని మూత్రాన్ని ఆపుకునే అలవాటు మీ మూత్రపిండాల వ్యవస్థను నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది. మూత్రాశయం నిండినప్పుడు మూత్రవిసర్జనకు మెదడు సందేశాన్ని పంపుతుంది. దానిని పెడచెవిన పెట్టి... విసర్జించకుండా ఉంటే దీర్ఘకాలంలో కిడ్నీలు, మూత్రాశయం, మూత్ర వ్యవస్థ దెబ్బతింటాయి. మూత్రాన్ని బలవంతంగా ఆపుకోవడం వల్ల మూత్రాశయంపై అధిక ఒత్తిడి ఏర్పడి అక్కడ ఉండే కండరాలు బలహీనమవుతాయి. మూత్రాశయం అతిగా సాగడం వల్ల దాని కండరాల పటుత్వం తగ్గిపోయి మూత్రం లీక్ అవుతుంది. మూత్రాన్ని చాలాసార్లు ఆపుకోవడం వల్ల మూత్రాశయంలో బ్యాక్టీరియా పేరుకుపోతుంది. ఇది క్రమంగా మూత్రనాళాల ఇన్ఫెక్షన్‌కు సైతం దారితీస్తుంది. దీంతో మంట, మూత్రంలో దుర్వాసన, జ్వరం వంటి లక్షణాలు ఏర్పడతాయి. మూత్ర నాళాల ఇన్ఫెక్షన్‌కు చికిత్స చేయకపోతే అది కిడ్నీలను ప్రభావితం చేస్తుంది. మూత్రాన్ని బలవంతంగా ఆపుకోవడం వల్ల కిడ్నీల్లో లవణాలు పేరుకుపోయి.. రాళ్లు ఏర్పడటానికి కారణమవుతుంది.

ఇన్ఫెక్షన్లు, పక తడపడం, బ్లాడర్ కండరాలు బలహీనపడటం వంటి సమస్యలు చిన్నపిల్లలో తలెత్తుతాయి. మూత్రపిండాల్లో రాళ్లు, కండరాల నొప్పి, బ్లాడర్ స్ట్రెచింగ్, లాంటి సమస్యలు పెద్దవారిలో వస్తుంటాయి. అందుకే మూత్రాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలి. దానికోసం కొన్ని చిటాల్ని పాటించాలి. మీ శరీరం ఇచ్చే సంకేతాల్ని తప్పక వినండి. మూత్రం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే వెళ్లండి. తగినంత నీరు తాగడం అలవాటు చేసుకోండి. ఈ అలవాటు వల్ల మూత్రం పలుచగా ఉంటుంది. దీంతో ఇన్ఫెక్షన్ల భయం తగ్గుతుంది. రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగడం మంచిది. నీరు తకువైతే మూత్రం గాఢత పెరిగి మంట పుడుతుంది. మూత్ర విసర్జన చేసే సమయంలో పూర్తిగా యూరిన్ ఖాళీ అయ్యేలా చూసుకోండి. మూత్రాశయాన్ని చికాకు పెట్టే టీ, కాఫీలను పరిమితిలో తీసుకోండి. ప్రతీ మూడు గంటలకు ఒకసారి మూత్రవిసర్జన చేయడానికి ప్రయత్నించండి. ఇన్ఫెక్షన్లు రాకుండా జననేంద్రియ భాగాలను శుభ్రంగా ఉంచుకోండి.



# మంచి నిద్ర.. మెరుగైన ఆరోగ్యం!

రోగనిరోధకశక్తిని పెంచుకోవటం అనగానే ఆరోగ్యకర ఆహారం, వ్యాయామం, పోషక మాత్రలు, విటమిన్లు, సూపర్ ఫుడ్స్ వంటివే గుర్తుకొస్తుంటాయి. కానీ కంటి నిండా నిద్ర పోవటమూ ముఖ్యమే. నిద్ర, రోగనిరోధక వ్యవస్థ రెండూ ఒకదాంతో మరోటి ముడిపడి ఉంటాయి. నిద్ర పోతున్నప్పుడు రోగనిరోధక శక్తికి దన్నుగా నిలిచే రకరకాల కీలక ప్రక్రియలు కొనసాగుతాయి. సైటోకైన్ల ఉత్పత్తి: సైటోకైన్లనే ప్రొటీన్లు వార్తాహరులుగా పనిచేస్తూ.. రోగనిరోధక ప్రతిస్పందనను నియంత్రిస్తుంటాయి. ఇంటర్ల్యూకిన్ 1 (ఐఎల్-1), ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్ (టీఎన్ఎఫ్) వంటి కొన్ని సైటోకైన్ల సంఖ్య నిద్రపోతున్నప్పుడు పెరుగుతుంది. ఇవి వాపు ప్రక్రియ, ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో సాయం చేస్తాయి. నిద్రలేమితో వీటి ఉత్పత్తి పడిపోతుంది. రోగనిరోధక రక్షణ వ్యవస్థ బలహీనపడుతుంది. టి-కణాల చురుకుదనం: తెల్ల రక్తకణాల్లో ఒకటైన టి-కణాలు ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి చురుకుగా పనిచేయటానికి.. ఇన్ఫెక్షన్‌కు గురైన కణాలను గుర్తించి, వాటిని నిర్మూలించే సామర్థ్యం ఇనుమడించటానికి నిద్ర తోడ్పడుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. యాంటి బాడీస్ ఉత్పత్తి: రోగకారక క్రిములను గుర్తించి, వాటిని నిర్వీర్యం చేసేవి యాంటి బాడీలే. ఇవి బాగా ఉత్పత్తి కావటానికి నిద్ర సాయం చేస్తుంది. రకరకాల జబ్బులను ఎదుర్కొనేలా శరీరం సన్నద్ధం కావటానికి దోహదం చేస్తుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించుకొని, జబ్బుల బారినపడకుండా ఉండాలంటే కంటి నిండా నిద్రపోవటానికి ప్రయత్నించండి. అర్ధరాత్రి వరకూ టీవీలు, మొబైల్ ఫోన్లు చూడటం మానేసి, త్వరగా నిద్రకు ఉపక్రమించండి. పెద్దవారిలో చాలామందికి రాత్రిపూట 7-9 గంటలు నిద్ర అవసరం. అలాగని అతిగానూ పడుకోవద్దు. 9-10 గంటల కన్నా ఎక్కువసేపు నిద్రిస్తున్నారంటే గాఢ నిద్ర కరువైందని, నిద్రపట్టక సతమతమవుతున్నారనే అర్థం.

## జీర్ణాశయ క్యాన్సర్ లక్షణాలు ఇవే.. ఇవి కనిపిస్తే
# ఏమాత్రం నిర్లక్ష్యం చేయకండి..



ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల్లో జీర్ణాశయ క్యాన్సర్ కూడా ఒకటి. కొత్తగా క్యాన్సర్ బారిన పడే వారిలో దాదాపు 1.5 శాతం మందిలో జీర్ణాశయ క్యాన్సర్ ఉంటుందని, ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది ఏటా ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచంలో అత్యంత సాధారణ క్యాన్సర్ లలో జీర్ణాశయ క్యాన్సర్ 5వ స్థానంలో ఉందని మహిళల్లో కంటే ఇది పురుషుల్లోనే ఎక్కువగా వస్తుందని వైద్యులు చెబుతున్నారు. జీర్ణాశయ క్యాన్సర్ కారణాలను, లక్షణాలను ముందుగానే తెలుసుకోవడం చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

### మింగడంలో ఇబ్బంది..


జీర్ణాశయ క్యాన్సర్ జీర్ణాశయ లైనింగ్ నుండి మొదలవుతుంది. గుండెలో మంట, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి వాటిని జీర్ణాశయ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలుగా చెప్పవచ్చు. అలాగే ఈ క్యాన్సర్ ప్రారంభదశలో ఉన్నప్పుడు మింగడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. ఈ పరిస్థితిని డిస్ఫాగియా అంటారు. అలసటగా ఉండడం, అనారోగ్యంగా అనిపించడంతో పాటు ఎల్లప్పుడూ వికారంగా ఉంటుంది. కొన్నిసార్లు రక్తపు వాంతులు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. అజీర్ణం సమస్య ఎక్కువగా ఉండడం, కడుపు ఉబ్బరం ఎక్కువవ్వడం, కొద్దిగా ఆహారాన్ని తీసుకున్నా కూడా కడుపు నిండిన భావన కలగడం వంటివి కూడా జీర్ణాశయ క్యాన్సర్ లక్షణాలుగా చెప్పవచ్చు.

### బరువు తగ్గడం..

అలాగే జీర్ణాశయ క్యాన్సర్ ప్రారంభ దశలో ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి వాటిని కూడా చూడవచ్చు. అదే విధంగా పొట్ట పైభాగంలో నొప్పి రావడం కూడా క్యాన్సర్ ప్రారంభ లక్షణాల్లో ఒకటి. శక్తిని కోల్పోయినట్టుగా ఉండడం, అలసటగా అనిపించడం వంటి లక్షణాలు రక్తహీనతను సూచిస్తాయి. కొన్నిసార్లు ఇవి వైరల్ ఇన్ఫెక్షన్ ను లేదా అల్సర్ ను కూడా సూచిస్తాయి. కానీ ఈ లక్షణాలు మరీ ఎక్కువగా ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే జీర్ణాశయ క్యాన్సర్ ఏ వయసులో వారికైనా రావచ్చు. 50 ఏళ్లు దాటిన పురుషుల్లో ఈ వ్యాధి వచ్చే అవకాశం మరింత ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

### ఇన్ఫెక్షన్‌తో వస్తే..

హెలికోబాక్టర్ పైలోరి అనే బ్యాక్టీరియాతో వచ్చే ఇన్ఫెక్షన్ దీర్ఘకాలం పాటు ఉంటే జీర్ణాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధితో సహా సంబంధం లేని జీర్ణాశయ పరిస్థితులు జీర్ణాశయ క్యాన్సర్ ప్రారంభానికి దోహదం చేస్తాయి. జీర్ణాశయంలోని పొర దెబ్బతిన్న తరువాత వాపుకు గురైనప్పుడు గ్యాస్ట్రిటిస్ వస్తుంది. ఈ సమస్యను అదుపు చేయకుండా వదిలేయడం ద్వారా ఈ పరిస్థితి క్యాన్సర్ గా మారే అవకాశం ఉంది. అదే విధంగా జన్యుపరంగా కూడా జీర్ణాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇవన్నీ కూడా జీర్ణాశయ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలనీ ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదని ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకుని తగిన చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.




# బ్యాలెన్స్ చేసుకుందాం!

ప్రొటీన్ విషయంలో శాకాహారులు దిగులు పడుతుంటారు. తగినంత అందటం లేదేమో, ప్రొటీన్ పొడుల వంటివి తీసుకోవాలేమో అని అనుకుంటుంటారు. నిజానికి ఆహారం ద్వారా లభించేలా చూసుకోవటమే ఉత్తమం. మనకు ఒక కిలో శరీర బరువుకు రోజుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. అదే 50 ఏళ్లు దాటితే 1.2 గ్రాములు కావాలి. మాంసం, గుడ్డు వంటి జంతు ప్రొటీన్లలో మొత్తం 9 అమైనో ఆమ్లాలుంటాయి. వీటిని శరీరం బాగా గ్రహిస్తుంది కూడా. సోయాబీన్స్ మినహా చాలా శాకాహార పదార్థాల్లో ఒకటి, రెండు అమైనో ఆమ్లాలు మాత్రమే ఉంటాయి. అలాగని నిరాశ పడాల్సిన పనిలేదు. రకరకాల పదార్థాలను కలిపి తీసుకుంటే ఒకదాంతో మరోటి భర్తీ అవుతాయి. ఉదాహరణకు- బియ్యం, గోధుమల వంటి తృణ ధాన్యాల్లో లైసిన్ ఉండదు. పప్పుదినుసుల్లో మిథియోనిన్ ఉండదు. కాబట్టి మూడొంతులు బియ్యం, గోధుమల వంటి తృణధాన్యాలు.. ఒక వంతు పప్పులు కలిపి తీసుకోవటం మంచిది. దీంతో బియ్యంలో లేని లైసిన్ పప్పులతో లభిస్తుంది. పప్పుల్లో లేని మిథియోనిన్ బియ్యం, గోధుమల నుంచి అందుతుంది. అప్పుడు అన్ని అత్యవసర అమైనో ఆమ్లాలు లభించినట్టవుతుంది. వీటిని శరీరం పూర్తిగా వాడుకుంటుంది. తగినంత ప్రొటీన్ అందుతుంది. మితిమీరి ప్రొటీన్ పొడులు వాడితే దీర్ఘకాలంలో దుష్ప్రభావాలకు దారితీయొచ్చు. మోతాదు మరీ ఎక్కువైతే కిడ్నీల మీద ఎక్కువ భారం పడుతుంది. ప్రొటీన్ జీర్ణమయ్యాక మిగిలిపోయే నత్రజనిని శరీరంలోంచి బయటకు పంపటానికి కిడ్నీలు ఎక్కువ పనిచేయాల్సి ఉంటుంది. కిడ్నీలు సరిగా పనిచేయని వారికిది చిక్కులు కలిగిస్తుంది.

# ఆహ్వానం ఉంటేనే ఎంట్రీ



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (వీరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్‌గా జరిగిన విషయం తెలిసిందే. కాగా రేపు (మార్చి 4, 2026) హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష్' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించబడిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగలఞ= కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.



# 'రయ్ రయ్ రారా'పై మెగాస్టార్ ప్రశంసల వర్షం..

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' నుంచి విడుదలైన రెండో పాట 'రయ్ రయ్ రారా' మ్యూజిక్ లవర్స్‌ను ఊపేస్తోంది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ, అభిమానులను ఫుల్ ఎనర్జీ మోడ్‌లోకి తీసుకెళ్లింది. విడుదలైన క్షణం నుంచి యూట్యూబ్, రీల్స్ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ పాటకు విపరీతమైన స్పందన లభిస్తోంది. ఈ పాటపై తాజాగా మెగాస్టార్ చిరంజీవి స్పందించడం వైరల్‌గా మారింది. తన సోషల్ మీడియా ద్వారా 'రయ్ రయ్ రారా' పాటలో ఎనర్జీ, ఎమోషన్, సినిమాటిక్ బ్రిలియెన్స్ అద్భుతంగా కలిసిపోయాయని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా రామ్ చరణ్ డ్యాన్స్ గురించి ప్రస్తావిస్తూ, "సూపర్ స్పీడ్‌లోనూ అద్భుతమైన గ్రేస్‌తో స్టెప్పులు వేస్తూ కనిపించిన చరణ్‌ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది" అని తెలిపారు. ఈ సాంగ్‌ను మరింత ప్రత్యేకంగా నిలబెట్టిన దర్శకుడు బుచ్చిబాబు సానాకు మెగాస్టార్ అభినందనలు తెలిపారు. అలాగే సంగీత మాంత్రికుడు ఏ.ఆర్. రెహమాన్ అందించిన బీట్‌లు పాటకు ప్రాణం పోశాయని కొనియాడారు. డ్యాన్స్ మాస్టర్ జానీ మాస్టర్ కొరియోగ్రఫీ కూడా ప్రత్యేకంగా మెప్పించిందని పేర్కొన్నారు. ఇక సినిమాటోగ్రాఫర్ రత్నవేలు విజువల్స్, సాహిత్య రచయిత అనంత శ్రీరామ్ పదాలు, నిర్మాత వెంకట సతీష్ కిలారు విజన్ అన్ని కలిసి ఈ సాంగ్‌ను ఒక మైలురాయిగా నిలబెట్టాయని చిరంజీవి అభిప్రాయపడ్డారు. 'రయ్ రయ్ రారా' సాంగ్‌కు వస్తున్న భారీ స్పందనతో 'పెద్ది' సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటికే టీజర్, ఫస్ట్ సాంగ్‌తో మంచి హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం, ఇప్పుడు రెండో పాటతో కూడా ట్రెండ్ సెట్ చేసింది. చిరంజీవి అందించిన ప్రశంసలు మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. 'పెద్ది' టీం మరిన్ని మైలురాళ్లు సాధించాలని, సినిమా ఘనవిజయం సాధించాలని తన ఆశీస్సులు తెలియజేశారు మెగాస్టార్. మొత్తానికి 'రయ్ రయ్ రారా' కేవలం ఒక పాటగా కాకుండా, మెగా అభిమానులకి ఓ ఎనర్జీ యాంథమ్‌గా మారిందని చెప్పాలి.

# థియేటర్లలో ఈ వారం పలు కొత్త సినిమాలు

ఈ వారం థియేటర్లలో పలు సినిమాలు విడుదలవుతున్నాయి. శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్'. శ్రీ హుసేన్ షా కిరణ్ దర్శకుడు. రెబా మోనికా జాన్ కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉత్కంఠ రేకెత్తించే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. పాటలు, వినోదం లేకుండా సాగే అచ్చమైన క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇకపోతే 'ఈ చిత్రం నవ్విస్తుంది, భయపెడుతుంది. చివరివరకూ ఉత్కంఠభరితంగా సాగుతుంది' అంటున్నారు శివాజీ. ఆయన కీలక పాత్రలో ఈటీవీ విన్ ఒరిజినల్ మూవీగా రూపొందిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. లయ కథానాయిక. ఈ మూవీలో అలీ, ధనరాజ్, రోహన్, బబ్లూ, చిత్రం శ్రీను, కమల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తొలుత ఈ మూవీని నేరుగా ఈటీవీ విన్ ఓటీటీ వేదికగా విడుదల చేయాలనుకున్నారు. కానీ, బలమైన కంటెంట్ కావడంతో థియేటర్‌కు తీసుకొస్తున్నారు. మార్చి 6న ఈ మూవీ విడుదల కానుంది. తెలుగు ప్రేక్షకులను అలరించడానికి మరో వినోదాత్మక కథ సిద్ధమైంది. శ్రీనాథ్ మాగంటి కథానాయకుడిగా బాల సతీశ్ దర్శకత్వంలో రూపొందుతున్న కామెడీ విలేజ్ డ్రామా 'మెన్షన్ హౌస్ మల్లేష్'. గ్రాయత్రి రమణ కథానాయిక. కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మించారు. మార్చి 6న ఈమూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. కొత్తగా పెళ్లయిన మల్లేష్ అనే యువకుడికి శోభనం రోజు రాత్రి అతడి భార్య ఇచ్చిన షాక్ ఏంటి? దాని నుంచి అతడు ఎలా బయటపడ్డాడు? మల్లేష్‌కు ఊళ్లో ఉన్న పంచాయతీలు ఏంటి? అన్నది వినోదాత్మకంగా తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ప్రముఖ నటి వరలక్ష్మి శరత్‌కుమార్ నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'సరస్వతి' ఈటీవీ విన్ సమర్పిస్తోంది. ప్రియమణి, ప్రకాశ్‌రాజ్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకొస్తోంది. 'మహిళా ప్రధానమైన సినిమా అని సందేశం ఇచ్చినట్టుగా ఉండదు ఈ చిత్రం. థ్రిల్లింగ్‌గా సాగుతూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతుంది' అని చిత్ర బృందం చెబుతోంది.






# సోషల్ మీడియాకు దూరంగా ఆలియా భట్!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ మరోసారి వార్తల్లో నిలిచారు. సెలబ్రిటీలు తరచుగా సోషల్ మీడియా విమర్శలు, ట్రోలింగ్, వ్యక్తిగత ఒత్తిళ్ల మధ్య దాన్నుంచి కొంత విరామం తీసుకోవడం సాధారణమే. ఇప్పటికే పలువురు స్టార్‌లు ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, తాజాగా ఆలియా కూడా సోషల్ మీడియా బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఇటీవలి కాలంలో ఆమె ఇంటర్నేషనల్ స్టేజ్‌లపై చేసిన ప్రదర్శనలు, ఫ్యాషన్ అప్పియరెన్సులు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. కొంతమంది నెటిజన్లు ఆమె స్టైల్, ఎంపికలపై విమర్శలు గుప్పించగా, మరికొందరు వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఈ ట్రోలింగ్ ఆమెను లోపల నుంచి ప్రభావితం చేసినట్టుగా సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. బయటకు ఎంత నిర్లక్ష్యంగా కనిపించినా, నిరంతర విమర్శలు ఎంతటి వారినైనా మానసికంగా కలవరపెడతాయని ఆమెకు దగ్గరైన వ్యక్తులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఆలియా కొంతకాలం పాటు సోషల్ మీడియా దూరంగా ఉండి, పూర్తిగా తన కెరీర్ పరమైన కమిట్‌మెంట్స్‌పై దృష్టి సారించాలని భావిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా ప్రముఖ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న లవ్ అండ్ వార్ సినిమాపై ఆలియా స్పెషల్ ఫోకస్ చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో ఆలియా తన భర్త రణ్‌బీర్ కపూర్‌తో కలిసి నటించనున్నారు. సినిమా రిలీజ్ టైమ్ కు మాత్రమే ఆమె ప్రమోషన్ల కోసం మళ్లీ ప్రజల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అప్పటివరకు పబ్లిక్ అపియరెన్సులు, ఈవెంట్లు, అవార్డు ఫంక్షన్లు వంటి కార్యక్రమాలకు విరామం ఇవ్వాలని ఆలియా నిర్ణయించుకున్నట్టు సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. వ్యక్తిగతంగా కుటుంబంతో గడిపే సమయాన్ని పెంచుకోవాలనే ఆలోచన కూడా ఈ నిర్ణయానికి కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. తన కూతురితో ఎక్కువ టైమ్ గడపాలని ఆలియా భావిస్తున్నారని సమాచారం. సోషల్ మీడియా ప్రస్తుతం సెలబ్రిటీలకు ఫ్యాన్స్ తో డైరెక్ట్ గా అనుసంధానం కల్పించే ప్రధాన వేదిక. అయితే అదే సమయంలో విమర్శలు, అపోహలు, అసత్య ప్రచారాలకు కూడా దారి తీస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో మానసిక ప్రశాంతత కోసం కొంత విరామం తీసుకోవడం సహజమేనని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# భారత్-ఇంగ్లండ్ మ్యాచ్‌కు వర్షం ముప్పు..
# రద్దయితే టీమిండియా ఇంటికే!

**టీ20 ప్రపంచకప్ 2026 సెమీస్‌లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ**

**ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌కు వర్షం ముప్పు**

**వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే సూపర్ 8 పాయింట్లతో ఇంగ్లండ్ ఫైనల్‌కు**

**భారత్ గ్రూప్‌లో రెండో స్థానంలో.. ఇంగ్లండ్ తమ గ్రూప్‌లో టాపర్‌గా నిలవడమే కారణం**

**గత రెండు ఎడిషన్లలోనూ భారత్-ఇంగ్లండ్ సెమీస్ విజేతకే టైటిల్ దక్కిన వైనం**




టీ20 ప్రపంచకప్ 2026 తుది అంకానికి చేరుకుంది. ఎల్లుండి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనున్న సెమీఫైనల్‌లో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు ఇంగ్లండ్‌తో తలపడనుంది. సూపర్ 8లో దక్షిణాఫ్రికాతో ఓటమితో ప్రయాణం ప్రారంభించినా, వెస్టిండీస్‌పై ఘన విజయంతో టీమిండియా సెమీస్‌లో అడుగుపెట్టింది. మరో సెమీస్‌లో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. అయితే, ఈ కీలకమైన నాకౌట్ మ్యాచ్‌లకు వర్షం ముప్పు పొంచి ఉండటంతో అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఒకవేళ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే ఏం జరుగుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఐసీసీ నిబంధనల ప్రకారం భారత్-ఇంగ్లండ్ సెమీఫైనల్ మ్యాచ్ వర్షం వల్ల గురువారం సాధ్యం కాకపోతే, శుక్రవారం రిజర్వ్ డేను కేటాయించారు. మ్యాచ్‌కు ఆలస్యమైనా, కనీసం 5 ఓవర్ల మ్యాచ్ నిర్వహించేందుకు అధికారులు ప్రయత్నిస్తారు. ఇందుకోసం మ్యాచ్ రోజున అదనంగా 90 నిమిషాలు, రిజర్వ్ డే రోజున 120 నిమిషాల సమయం అందుబాటులో ఉంటుంది. ఈ ప్రయత్నాలన్నీ విఫలమై, రిజర్వ్ డే రోజున కూడా ఆట సాధ్యపడక మ్యాచ్ పూర్తిగా రద్దయితే, సూపర్ 8 దశలో గ్రూపుల పాయింట్ల పట్టిక ఆధారంగా విజేతను నిర్ణయిస్తారు. ఈ నిబంధన టీమిండియాకు ప్రతికూలంగా మారనుంది. సూపర్ 8లో ఇంగ్లండ్ తమ గ్రూప్‌లో ఆడిన మూడు మ్యాచ్‌లలో గెలిచి టాపర్‌గా నిలిచింది. మరోవైపు భారత జట్టు రెండు విజయాలతో తమ గ్రూప్‌లో రెండో స్థానంలో సెమీస్‌కు అర్హత సాధించింది. దీంతో మ్యాచ్ పూర్తిగా రద్దయితే, గ్రూప్‌లో మెరుగైన స్థానంలో ఉన్న ఇంగ్లండ్ జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఒకవేళ రెండు సెమీఫైనల్స్ కూడా రద్దయితే, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు ఫైనల్‌లో తలపడతాయి. గత రెండు టీ20 ప్రపంచకప్‌లలో భారత్-ఇంగ్లండ్ సెమీస్ పోరు ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన సెమీస్‌లో ఇంగ్లండ్ చేతిలో ఓడిన భారత్ ఇంటిముఖం పట్టగా, ఆ టోర్నీలో ఇంగ్లండ్ విజేతగా నిలిచింది. 2024లో మాత్రం రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ప్రతీకారం తీర్చుకుని, ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి కప్ గెలుచుకుంది. ఈ రెండు సందర్భాల్లోనూ ఈ సెమీస్‌లో గెలిచిన జట్టే ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఎల్లుండి జరగబోయే మ్యాచ్‌పై ఉత్కంఠ మరింత పెరిగింది.



## నా ఫేవరెట్ హీరోలు అల్లు అర్జున్, మహేశ్ బాబు

**సంజు శాంసన్**

టీమిండియా క్రికెటర్ సంజు శాంసన్ మైదానంలో తన అద్భుతమైన ఆటతీరుతో ఎంతగానో ఆకట్టుకుంటున్నాడు. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో 97 పరుగులతో ఒంటరి పోరాటం చేసి జట్టును గెలిపించడంతో ఒక్కసారిగా హీరో అయ్యాడు. ఈ నేపథ్యంలో ఆయన వ్యక్తిగత విషయాలపై అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఈ క్రమంలో, గతంలో తనకు ఇష్టమైన తెలుగు హీరోల గురించి సంజు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో భాగంగా సంజు శాంసన్ టాలీవుడ్ హీరోలపై తన అభిమానాన్ని పంచుకున్నాడు. తనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే చాలా ఇష్టమని, తాను మలయాళీ అయినప్పటికీ ఆయన సినిమాలన్నీ చూస్తానని తెలిపాడు. అలాగే సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా తన ఫేవరెట్ హీరో అని చెప్పాడు. మహేశ్ బాబు స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుంటాయని ప్రశంసించాడు. గతంలో మహేశ్ పుట్టినరోజున సంజు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు కూడా తెలిపాడు. 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ వచ్చినప్పుడు కూడా సంజు స్పందిస్తూ.. సౌత్ ఇండియన్ సినిమా గ్లోబల్ స్థాయికి చేరడం గర్వంగా ఉందని పేర్కొన్నాడు. తనకు తెలుగు మాస్ మసాలా సినిమాలు, పాటలు బాగా నచ్చుతాయని సరదాగా వ్యాఖ్యానించాడు. తాను తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు వీరాభిమానిని అని కూడా సంజు ఈ సందర్భంగా వెల్లడించాడు.

## ఆల్ టైమ్ రికార్డు తిరగరాసిన భారత్, వెస్టిండీస్ సూపర్-8 మ్యాచ్

**భారత్ - వెస్టిండీస్ సూపర్ 8 మ్యాచ్‌కు రికార్డు స్థాయి డిజిటల్ వ్యూయర్‌షిప్**


**2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్ రికార్డును బద్దలు కొట్టిన తాజా మ్యాచ్**

**ఐసీసీ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో 56 శాతం పెరిగిన వాచ్ టైమ్**

**జర్మనీ, ఇటలీ, జపాన్ వంటి దేశాల్లోనూ క్రికెట్‌కు పెరుగుతున్న ఆదరణ**

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ముఖ్యంగా భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన సూపర్ 8 మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్‌లో ఆల్ టైమ్ రికార్డులను తిరగరాసింది. గత 2024 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ సమయంలో నమోదైన అత్యధిక కాంకరెంట్ వ్యూస్ (ఒకేసారి చూసేవారి సంఖ్య) రికార్డును... ఈ ఇండియా-వెస్టిండీస్ మ్యాచ్ అధిగమించడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న ఈ మెగా టోర్నీ డిజిటల్ ఎంగేజ్‌మెంట్‌లో మునుపెన్నడూ లేని విధంగా దూసుకుపోతోంది. ఐసీసీ.టీవీ (×జజ్.జ)లో ఇప్పటికే 2024 పూర్తి టోర్నీ గణాంకాలను మించి వ్యూస్ నమోదయ్యాయి. గత టోర్నీతో ఇదే సమయానికి పోల్చి చూస్తే.. యూనిక్ యూజర్లు 28 శాతం పెరగ్గా, మొత్తం వాచ్ టైమ్ 56 శాతం వృద్ధి చెందింది. ఇక సోషల్ మీడియాలో ఐసీసీ వీడియో వ్యూస్ ఇప్పటికే 10 బిలియన్ల మార్కును దాటాయి. సగటున ఒక్కో యూజర్ మ్యాచ్ చూసే సమయం కూడా గతంలో 47 నిమిషాలు ఉండగా, ఇప్పుడు అది 58 నిమిషాలకు పెరిగింది. ముఖ్యంగా ఇంగ్లీష్ యేతర భాషల ఫీడ్స్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. మొత్తం ప్లే-టైమ్‌లో సగం వాటా హిందీ, ఉర్దూ, నేపాలీ, జపనీస్ వంటి ఇతర భాషలదే కావడం గమనార్హం. ఇక క్రికెట్‌కు కొత్తగా పరిచయమవుతున్న దేశాల్లో (నాన్-ట్రెడిషనల్ మార్కెట్స్) ఆదరణ భారీగా పెరిగింది. జర్మనీలో 150 శాతం, ఇటలీలో 136 శాతం, జపాన్, దక్షిణ కొరియాల్లో 100 శాతానికి పైగా వ్యూయర్‌షిప్ పెరిగింది. క్రికెట్‌ను విశ్వవ్యాప్తం చేయాలన్న ఐసీసీ లక్ష్యం దిశగా ఈ గణాంకాలు సానుకూల సంకేతాలను ఇస్తున్నాయి.

## కొడుకుతో లండన్ వీధుల్లో విరాట్ కోహ్లీ



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, బాలీవుడ్ నటి అనుష్క శర్మ తమ పిల్లలకు సాధారణమైన, ప్రశాంతమైన జీవితాన్ని అందించేందుకు మీడియాకి దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్న ఈ జంట, తమ వ్యక్తిగత జీవితానికి పూర్తి ప్రాధాన్యం ఇస్తోంది. తాజాగా విరాట్ కోహ్లీ తన కుమారుడు అకాయ్‌తో కలిసి లండన్ వీధుల్లో నడుచుకుంటూ వెళుతున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో వారి ప్రైవేట్ జీవితానికి అద్దం పడుతోంది. ఈ వీడియోలో విరాట్ చాలా క్యాజువల్ డ్రెస్‌లో, కొడుకు చేయి పట్టుకుని నడుస్తూ కనిపించాడు. క్రికెట్ మైదానంలో దూకుడుగా కనిపించే కోహ్లీ, ఒక సాధారణ తండ్రిలా తన కొడుకుతో సమయం గడుపుతున్న దృశ్యాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబానికి అతడు ఇస్తున్న ప్రాధాన్యాన్ని చూసి ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. భారత్‌లో ఉండే తీవ్రమైన మీడియా ఒత్తిడి నుంచి తమ పిల్లలు వామిక, అకాయ్‌లను దూరంగా ఉంచుతూ, ఒక సాధారణ బాల్యాన్ని అందించాలనే ఉద్దేశంతోనే విరాట్, అనుష్క ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా 2024 ఫిబ్రవరిలో అకాయ్ పుట్టిన తర్వాత వారు లండన్‌లోని ఖరీదైన నాటింగ్ హిల్ ప్రాంతానికి మకాం మార్చారు. అక్కడ వారు ఎలాంటి భారీ భద్రత లేకుండా స్థానిక కేఫ్‌లకు వెళ్లడం, పార్కుల్లో తిరగడం వంటి పనులు చేస్తూ తరచూ అభిమానులకు కనిపిస్తుంటారు. వారి నిరాడంబర జీవనశైలి అందరినీ ఆకర్షిస్తోంది. 2013లో ఒక వాణిజ్య ప్రకటన చిత్రీకరణలో కలుసుకున్న విరాట్, అనుష్క 2017లో ఇటలీలో వివాహం చేసుకున్నారు. వీరికి 2021లో కుమార్తె వామిక, 2024లో కుమారుడు ఆకాయ్ జన్మించారు. కెరీర్ విషయానికొస్తే, విరాట్ కోహ్లీ 2024 వరల్డ్ కప్ తర్వాత టీ20 ఫార్మాట్‌కు, అలాగే 2025 మేలో టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే వన్డేలతో పాటు ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడుతున్నాడు. మరోవైపు అనుష్క శర్మ కుటుంబానికే ఎక్కువ సమయం కేటాయించేందుకు సినిమాలకు విరామం ఇచ్చారు.



## ఇంగ్లండ్‌పై భారత్‌కు ఆ రెండే బలం: గవాస్కర్

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఎల్లుండి ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ మధ్య జరగనున్న సెమీఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా సాగుతుందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ జోస్యం చెప్పాడు. అయితే, జస్‌ప్రీత్ బుమ్రా వంటి అద్భుతమైన బౌలర్ ఉండటం, బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉన్న ఫ్లెక్సిబిలిటీ కారణంగా ఆతిథ్య టీమిండియాకే స్వల్పంగా గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డాడు. 2022, 2024 తర్వాత ఇరు జట్లు మరోసారి సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో గవాస్కర్ మాట్లాడుతూ.. "రెండు జట్లూ అన్ని విభాగాల్లో సమఉజ్జీలుగా ఉన్నాయి. ఇరు జట్లలోనూ అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్‌లు ఉన్నాయి. మిడిల్ ఆర్డర్ బలంగా ఉంది, మంచి ఫినిషర్లు కూడా ఉన్నారు. ఇంగ్లండ్ జట్టులోని కొంతమంది ఆటగాళ్లకు ఐపీఎల్ ఆడిన అనుభవం ఉంది. వారికి భారత పిచ్‌లపై, నాకౌట్ మ్యాచ్‌ల ఒత్తిడిపై మంచి అవగాహన ఉంటుంది. అందుకే ఇది హోరాహోరీ మ్యాచ్ అవుతుంది" అని వివరించాడు. అయితే, ఈ మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించేది జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగేనని గవాస్కర్ స్పష్టం చేశాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలోనే బుమ్రాతో కనీసం రెండు ఓవర్లు వేయించాలని సూచించాడు. "పవర్‌ప్లేలో బుమ్రా బౌలింగ్‌కు వస్తే, జోస్ బట్లర్, ఫిల్ సాల్ట్, హ్యారీ బ్రూక్ వంటి కీలక ఆటగాళ్ల వికెట్లు తీయగలడు. అలా జరిగితే ఇంగ్లండ్ బ్యాటింగ్ వెన్నెముక విరిచినట్లే అవుతుంది. అతని బౌలింగ్‌ను అంచనా వేయడం చాలా కష్టం. అందుకే అతను అన్ని ఫార్మాట్లలోనూ అత్యంత ప్రమాదకరమైన బౌలర్‌గా రాణిస్తున్నాడు" అని గవాస్కర్ తెలిపాడు. భారత జట్టుకు ఉన్న మరో పెద్ద బలం బ్యాటింగ్ ఆర్డర్‌లోని ఫ్లెక్సిబిలిటీ అని, దానికి తిలక్ వర్మ చక్కటి ఉదాహరణ అని ఆయన ప్రశంసించాడు. "తిలక్ వర్మ చాలా స్మార్ట్ క్రికెటర్. పరిస్థితిని అంచనా వేసి, దానికి తగ్గట్లుగా ఆడతాడు. అతను నంబర్ 3లో, అవసరమైతే 5 లేదా 6వ స్థానంలో కూడా బ్యాటింగ్ చేయగలడు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో సంజూ శాంసన్‌పై ఒత్తిడి తగ్గించి అతను ఆడిన తీరు అద్భుతం. తిలక్ లాంటి ఆటగాళ్లు జట్టులో ఉండటం భారత్ అదృష్టం" అని అన్నాడు. ఇదే సమయంలో ఈ టోర్నీలో పెద్దగా రాణించకపోయినా ఇంగ్లండ్ సీనియర్ ఆటగాడు జోస్ బట్లర్‌ను తేలిగ్గా తీసుకోవద్దని గవాస్కర్ హెచ్చరించాడు. "ఫామ్‌లో లేకపోవచ్చు కానీ... బట్లర్ కూడా అభిషేక్ శర్మ లాంటి ప్రమాదకరమైన ఆటగాడు. అతని వికెట్‌ను త్వరగా తీయడం భారత్‌కు చాలా ముఖ్యం. గురువారం నాడు అతను ఫామ్ అందుకోకూడదని ఆశిద్దాం" అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

## ఏఎఫ్ సీ టోర్నీలో తమ జాతీయ గీతం పాడేందుకు నిరాకరించిన ఇరాన్ మహిళల ఫుట్ బాల్ జట్టు

ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్ వేదికగా జరుగుతున్న ఏఎఫ్ సీ టోర్నీలో ఇరాన్ మహిళల ఫుట్ బాల్ జట్టు సంచలన నిర్ణయం తీసుకుంది. దక్షిణ కొరియాతో జరిగిన తమ ఆరంభ మ్యాచ్‌కు ముందు మైదానంలో జాతీయ గీతం ఆలపించే సమయంలో ఇరాన్ క్రీడాకారిణులు మౌనంగా ఉండిపోయారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఇటీవల ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో మరణించిన ఘటనకు నిరసనగా జట్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్ల క్రీడాకారులు మైదానంలో వరుసలో నిలబడగా, ఇరాన్ జాతీయ గీతం ప్లే అయ్యింది. అయితే జట్టు సభ్యులతో పాటు ప్రధాన కోచ్ మార్జియే జాఫరీ కూడా గీతాన్ని ఆలపించకుండా మౌనంగా నిలబడ్డారు. వీరంతా సూటిగా చూస్తూ, ఎటువంటి చలనం లేకుండా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌కు ముందు జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్ కెప్టెన్ జహ్రా ఘన్బారి, కోచ్ జాఫరీ పాల్గొనగా.. ఖమేనీ మృతికి సంబంధించిన ప్రశ్నలు ఎదురయ్యాయి. దీనిపై కోచ్ జాఫరీ పార్సీ భాషలో సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించింది. అయితే, ఈఎస్‌పీఎన్ కథనం ప్రకారం.. అక్కడ ఉన్న ఏఎఫ్‌సీ మీడియా ప్రతినిధి ఆమె సమాధానాన్ని అనువదించకుండానే మధ్యలోనే అడ్డుకోవడం గమనార్హం. "ఈ ప్రశ్నకు ఇంతటితో చాలు, కేవలం ఆటపైనే దృష్టి పెడదాం" అని సదరు ప్రతినిధి వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఇక మ్యాచ్ విషయానికి వస్తే, ఆసియాలోనే అత్యంత బలమైన జట్లలో ఒకటైన దక్షిణ కొరియా చేతిలో ఇరాన్ ఓటమి పాలైంది. కొరియా ప్లేయర్ చో యు-రి తొలి అర్ధభాగంలో గోల్ చేయగా, విరామం తర్వాత కిమ్ హ్యే-రి, కో యూ-జిన్ చెరో గోల్ సాధించి కొరియా విజయాన్ని ఖాయం చేశారు. ఓటమిని చవిచూసినప్పటికీ, తమ జట్టు ప్రదర్శన పట్ల కోచ్ జాఫరీ సంతృప్తి వ్యక్తం చేసింది.

"దక్షిణ కొరియా ఆసియాలో కఠినమైన జట్లలో ఒకటి. వారితో మ్యాచ్ కష్టంగా ఉంటుందని మాకు ముందే తెలుసు. రెండో అర్ధభాగంలో మా వ్యూహాన్ని మార్చి ఒత్తిడి పెంచాం. అయితే పెనాల్టీ విషయంలో జరిగిన పొరపాటు, సెట్-పీస్ ద్వారా గోల్ ఇవ్వడం మా క్రీడాకారిణుల తప్పిదమే అయినప్పటికీ.. మొత్తం మీద జట్టు ప్రదర్శన చాలా బాగుంది" అని ఆమె పేర్కొంది. ప్రపంచ కప్‌లో నాలుగు సార్లు ఆడిన కొరియా వంటి జట్టుతో పోటీపడి, తమ సత్తా చాటడంపై ఆమె హర్షం వ్యక్తం చేసింది.

# కలెక్టర్ల సమావేశంలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక సూచనలు






సిద్దిపేట, మార్చి 02: కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలోని ప్రతి నిజమైన అర్హుడికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు సమీపంలోని వైద్య కళాశాలలకు అనుసంధానం చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న సంస్థలకు ప్రతి నెల బిల్లులు సమయానికి చెల్లించేలా చూడాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కే. హేమావతి పాల్గొన్నారు.

## మూసుకున్న యాదగిరిగుట్ట గుడి తలుపులు

యాదగిరిగుట్ట : సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గుడి తలుపులు మూసుకున్నాయి. మంగళవారం ఉదయం 5:45 నుండి ఉదయం 7 గంటల వరకు మాత్రమే స్వామివారి దర్శనం కోసం భక్తులను ప్రధానాలయంలోకి అనుమతించిన ఆలయ అధికారులు.. ఉదయం 7 గంటల నుండి బుధవారం తెల్లవారుజామున ఉదయం 3 గంటల వరకు గర్భగుడి ద్వారాలు మూసివేశారు. చంద్రగ్రహణం కారణంగా దర్శనాలు నిలిపివేయడంతో.. ఆలయ పరిసరాలు నిర్మానుష్యంగా మారాయి. స్వామివారి దర్శన క్యూలైన్లు, ప్రసాద కౌంటర్లు వెలవెలబోయాయి. లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, సత్యనారాయణ-స్వామి వ్రత మండపాలు, బస్ బే ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ఏరియా, ఆలయ ఘాట్ రోడ్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఇక చంద్రగ్రహణం అనంతరం బుధవారం ఉదయం 3 గంటలకు ఆలయాన్ని తెరిచి గ్రహణ దోష పరిహారార్థం ఆలయాన్ని శుద్ధి చేసి సంప్రోక్షణ పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 3 నుండి ఉదయం 5:45 గంటలకు వరకు ఆలయ సంప్రోక్షణ అనంతరం సుప్రభాత సేవ ద్వారా లక్ష్మీనరసింహస్వామిని మేల్కొల్పుతారు. అనంతరం నారసింహుడికి తిరువారాధన, బాలభోగం, ఆరగింపు, నిజాభిషేకం, సుదర్శన నారసింహ హోమం, సహస్రనామార్చన పూజలు చేపట్టనున్నారు. అనంతరం ఉదయం 8:45 గంటల నుండి దర్శనాలు పునరుద్ధరించి భక్తులను ఆలయంలోకి అనుమతించనున్నారు. కాగా మంగళవారం మధ్యాహ్నం 3:20 గంటల నుండి సాయంత్రం 6:47 వరకు సంపూర్ణ చంద్రగ్రహణం కొనసాగింది.



## వైశ్య సేవా కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు



కరీంనగర్: వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని ఆర్యవైశ్య అనుబంధ సంఘాల సమన్వయంతో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చిదుర సురేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా హోలీ వేడుకలను ఆప్యాయత వాతావరణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సహజ రంగులు ఉపయోగిస్తూ అందరూ ఒకచోట చేరి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాత విభేదాలను మరిచి స్నేహభావాన్ని పెంపొందించుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. కల్చరల్ అండ్ డివోషనల్ కోఆర్డినేటర్ నలుమాచు చంద్రశేఖర్ మాట్లాడుతూ, హోలీ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఐక్యత, స్నేహం, ఆనందానికి సంకేతమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మంస్త్యాల రమేష్, ఎలగందుల మునీందర్, పల్లెర్ల శ్రీనివాస్, పల్లెర్ల వేణుమాధవ్, రామిడి శ్రీధర్, నార్ల శ్రీనివాస్, కైలాస నవీన్, బొల్లం శ్రీనివాస్, మాదూరి మల్లేశం, కొండ రాంబాబు, పోకల లక్ష్మీనారాయణ, 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, పట్టణ అవోపా అధ్యక్షులు నలుమాసు సుదర్శనం, కోశాధికారి కట్కూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. వేడుకలకు విచ్చేసిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు.

## గుండ్లపల్లి--పొత్తూరు రోడ్డు పనులు వేగవంతం చేయాలి: ముత్యాల జగన్‌రెడ్డి



గన్నేరువరం, మార్చి 02: గుండ్లపల్లి--పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని బీజేపీ మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గన్నేరువరం మండలంలో నడిరోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కంకర రాళ్ల వల్ల చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తికాలేదని, ప్రస్తుతం కూడా జాప్యం జరుగుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం గుండ్లపల్లి--పొత్తూరు రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఘనంగా హోలీ సంబరాలు.. ఉత్సాహంగా పాల్గొన్న నగరవాసులు



హుస్నాబాద్,జనత న్యూస్: రంగుల పండుగ హోలీని పురస్కరించుకుని హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై మంగళవారం హోలీ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ధర్మవీర్ యోగా శిక్షణ సంస్థ, ఎంఎండీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు, పురుషులు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.నిత్యం పని ఒత్తిడితో బిజీగా ఉండే పట్టణ ప్రజలు హోలీ వేడుకల్లో భాగంగా రంగులను పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఆనందోత్సాహాల మధ్య రంగుల కేరింతలతో ఆ ప్రాంతం హోలీ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ధర్మవీర్ యోగా శిక్షకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన రజిని, హేమలత, చిత్ర, పూర్ణిమ, లత, యోగ సాధకులు,మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, సంపత్, సతీష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాపాల నరసింహుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి

దాచారం సర్పంచ్ బైరా మానస రాజేందర్.



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని దాచారం గ్రామంలో కొలువై ఉన్న తాపాల నరసింహస్వామి జాతర మహోత్సవము ప్రతి ఏటా శుద్ధ పాల్గొనమాసం పౌర్ణమి తిథి రోజు జరుపుకోవాలని ఆనవాయితీ , ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ బైరా మానస రాజేందర్ ఈ ఏటా జాతర మహోత్సవాన్ని మంగళవారం గ్రామస్తులు, గ్రామ పెద్దల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించి స్వామిని పూజించారు. ఈ జాతర మహోత్సవంలో గ్రామస్తులు శకటోత్సవాన్ని కన్నుల పండుగల జరుపుకున్నారు. గ్రామస్తులతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రుడయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దీటి బాల నర్సు, బెజ్జంకి మండల మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు వడ్లకొండ శ్యామ్ గౌడ్, బీజేపీ నాయకులు వడ్లకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబరావును పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు



ఖమ్మం, మార్చి 02: సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబరావును డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా ప్రతినిధులు మంగళవారం పరామర్శించారు. ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆరోగ్య విషయాన్ని తెలుసుకున్న డబ్ల్యూజేఐ నాయకులు ఖమ్మంలోని ఆయన నివాసానికి వెళ్లి బాగోగులు తెలుసుకున్నారు. కుటుంబరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వరరావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, సహ కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాసరావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజకవర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టెకోల చిన నరసయ్య, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com